# 86. అత్ తారిఖ్ (ప్రభాత నక్షత్రం) సూరా

## పరిచయం

ఈ సూరా మక్కా కాలానికి చెందినది. ఇందులో మొత్తం 17 ఆయతులు ఉన్నాయి. ఇందులో ముఖ్యంగా ప్రస్తావించిన విషయాలు – ప్రళయం, మరణించిన తర్వాత మళ్ళీ లేపబడడం, దైవవాణి అవతరించడం. మొదటి ఆయతులో వచ్చిన 'తారిఖ్' ( ప్రభాత నక్షత్రం) అన్న ప్రస్తావననే ఈ సూరాకు పేరుగా పెట్టడం జరిగింది. మనిషిని ఏ విధంగా వీర్యద్రవం నుంచి సృష్టించింది తెలుపుతూ అల్లాహ్ మరణించిన ప్రతి ఒక్కరిని తీర్పుదినం రోజున మళ్ళీ లేపినిలబెట్టగలడని, ఆ రోజున యావత్తు మానవాళి తుది తీర్పు కోసం దేవుని ముందు హాజరవుతుందని చెప్పడం జరిగింది. ఆ రోజున ప్రతిఒక్కరి మంచి లేదా చెడు పనులు బట్టబయలవుతాయి. దివ్యఖుర్ఆన్ దేవుడు పంపిన సత్యమనీ, ఇది మంచిని చెడు నుంచి వేరు చేస్తుందనీ, ఇవి వ్యర్థమైన ప్రసంగాలు కావని నొక్కి చెప్పింది.

## 86. అత్ తారిఖ్ [1] సూరా

అవతరణ :మక్కా ఆయతులు : 17

అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

**1** ఆకాశం సాక్షిగా! రాత్రి చీకటిలో ప్రస్ఫుటమయ్యే దాని సాక్షిగా!

**2** రాత్రిపూట ప్రస్ఫుటమయ్యేదేమిటో నీకు తెలుసా?

**3** అది ప్రకాశించే నక్షత్రం.[2]

**4** తనను కనిపెట్టుకుని ఉండే దూత లేకుండా ఏ ప్రాణీ లేదు.[3]

## سُورَةُ الطَّارِقِ

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ ۝

وَالسَّمَاءِ وَالطَّارِقِ ۝١

وَمَا أَدْرَاكَ مَا الطَّارِقُ ۝٢

النَّجْمُ الثَّاقِبُ ۝٣

إِنْ كُلُّ نَفْسٍ لَمَّا عَلَيْهَا حَافِظٌ ۝٤

1. హ్రజత్ ఖాలిద్ ఉద్వానీ (రజి) ఇలా అంటున్నారు: నేను దైవప్రవక్తను ఊతకర్ర సహాయంతోనో, ధనస్సు సహాయంతోనో సఖీఫ్ బజారులో నిలబడి ఉండగా చూశాను. ఆయన (సఅసం) నానుండి సహాయం పొందేందుకు వచ్చారు. అక్కడే నేను ఆయన (స) నుండి అత్ తారిఖ్ సూరా విన్నాను. నేనప్పటికి ఇస్లాం స్వీకరించలేదు. అయినా ఈ సూరాను కంఠస్థం చేసుకున్నాను. ఆ తరువాత దేవుడు నాకు ఇస్లాం భాగ్యం కూడా ప్రసాదించాడు. ఇస్లాం స్వీకారం తరువాత కూడా నేను ఈ సూరాను పఠించాను (ముస్నదె అహ్మద్ – 4/335).

   హ్రజత్ ముఆజ్ (రజి) ఒకసారి మగ్రిబ్ నమాజులో అల్ బఖరా, నిసా సూరాలను పఠించారు. ఈ సంగతి దైవప్రవక్తకు తెలిసినపుడు ఆయన "నువ్వు ప్రజలను పరీక్షలకు లోను చేస్తున్నావా?" అంటూ ముఆజ్‌ను మందలించారు. 'నువ్వు వస్సమాయి వత్తారిఖ్, వష్షమ్స్', మరలాంటి సూరాలే పఠిస్తే సరిపోతుంది కదా! అని కూడా సూచించారు (నసాయి – కితాబుల్ ఇఫ్తితాహ్).

2. **'తారిఖ్'** ( طَارِقٌ ) అంటే ఏమిటో స్వయంగా ఖుర్ఆనే స్పష్టం చేసింది. తారిఖ్ అనేది అసలు 'తురూఖ్' నుంచి వచ్చింది. తురూఖ్ అంటే తలుపు తట్టడం. ఆ క్రమంలోనే రాత్రివేళ ఇంటికి వచ్చేవారిని 'తారిఖ్' అంటారు. నక్షత్రాలను కూడా 'తారిఖ్'గా అభివర్ణించటంలోని ముఖ్య ఉద్దేశం ఏమిటంటే అవి పగటివేళ కనుమరుగై పోయి, రాత్రివేళ మెరుస్తూ ప్రత్యక్షమవుతాయి.

3. ప్రతి ప్రాణి (మనిషి)పై దైవదూతలు నియమించబడి ఉన్నారు. వారు అతని

| | |
|---|---|
| **5** ఇక మానవుడు, తాను దేంతో పుట్టించ బడ్డాడో చూసుకోవాలి. | فَلْيَنْظُرِ الْإِنْسَانُ مِمَّ خُلِقَ ۝٥ |
| **6** అతను ఎగిసిపడే నీటితో పుట్టించ బడ్డాడు.[4] | خُلِقَ مِنْ مَّآءٍ دَافِقٍ ۝٦ |
| **7** అది వెన్నెముక, ఛాతీ భాగం మధ్య నుండి వెలువడుతుంది.[5] | يَّخْرُجُ مِنْ بَيْنِ الصُّلْبِ وَالتَّرَآئِبِ ۝٧ |
| **8** నిశ్చయంగా ఆయన, అతన్ని తిరిగి రప్పించుకునే శక్తిని కూడా కలిగి ఉన్నాడు.[6] | اِنَّهٗ عَلٰى رَجْعِهٖ لَقَادِرٌ ۝٨ |
| **9** ఆ రోజు లోగుట్టులన్నీ (రట్టయి) పరి కించబడతాయి.[7] | يَوْمَ تُبْلَى السَّرَآئِرُ ۝٩ |

సత్కర్మలతోపాటు దుష్కర్మలను కూడా నమోదు చేస్తూ ఉన్నారు. మరి కొంతమంది విద్వాంసుల ప్రకారం ఇక్కడ కనిపెట్టుకుని ఉండే దూతలంటే మనిషిని కాపాడే దూతలని అర్థం. ఉదాహరణకు: అర్రాద్ సూరా 11వ వచనం ప్రకారం మనిషిని కాపాడటానికి దేవుని తరఫున నియమితులైన దైవదూతలుంటారు. వారు మనిషిని ముందు వెనుకా అంటిపెట్టుకుని ఉంటారు.

4. అంటే – వీర్యంతో! రతిక్రీడ పరాకాష్ఠకు చేరినప్పుడు అది ఉధృతంగా – దుముకుతూ– వెలువడుతుంది. ఈ వీర్యకణమే స్త్రీ గర్భాశయంలోకి పోయి – దైవాదేశానుసారం – గర్భధారణకు కారకమవుతుంది.

5. పురుషుని వెన్నెముక నుండి, స్త్రీ ఛాతీభాగం నుంచి ఈ 'నీరు' ఉత్పన్నమవుతుందని అనబడుతోంది. వీరిరువురి నీళ్ళ మిశ్రమంతోనే మానవ సృష్టి ప్రక్రియ మొదలవుతుంది. అయితే దాన్ని ఒకే నీరుగా అభివర్ణించటంలోని ఆంతర్యం ఏమిటంటే అవి రెండూ ఏకమై ఒక్కటిగా అవుతాయి. **'తరాయిబ్'** అంటే కంఠహారం వ్రేలాడుతూ ఉండే (స్త్రీ) ఛాతీ భాగం.

6. అంటే మనిషి చచ్చిన తరువాత అతన్ని తిరిగి బ్రతికించే శక్తిని, అధికారాన్ని దేవుడు కలిగి ఉన్నాడు.

7. అంటే – అంతరంగాలలో దాగి ఉన్న రహస్య విషయాలన్నీ ఆ రోజు బహిర్గతం చేయబడతాయి. ఎందుకంటే వాటి ఆధారంగానే సత్కరించటమో లేక శిక్షించటమో

**10** అప్పుడు అతనికంటూ ఏ (అధికార) బలమూ ఉండదు. ఏ సహాయకుడూ ఉండదు.[8]

فَمَا لَهُ مِنْ قُوَّةٍ وَّلَا نَاصِرٍ ﴿١٠﴾

**11** వర్షం గల ఆకాశం సాక్షిగా![9]

وَالسَّمَآءِ ذَاتِ الرَّجْعِ ﴿١١﴾

**12** బీటలు వారే భూమి సాక్షిగా![10]

وَالْأَرْضِ ذَاتِ الصَّدْعِ ﴿١٢﴾

**13** నిశ్చయంగా ఇది (ఈ ఖుర్ఆన్) నిర్ణాయకమైన వాక్కు.[11]

إِنَّهُ لَقَوْلٌ فَصْلٌ ﴿١٣﴾

**14** ఇదేదో ఆషామాషీ విషయం కాదు.[12]

وَّمَا هُوَ بِالْهَزْلِ ﴿١٤﴾

---

చేయాల్సి ఉంటుంది. "దగా చేసిన ప్రతి వ్యక్తి వెనుక ఒక జెండా ఆనవాలుగా పాత బడుతుంది. వీడు ఫలానా ఫలానా దగుల్బాజీ పనులు చేశాడని ప్రకటించబడుతుంది" అని హదీసులో చెప్పబడింది (సహీహ్ బుఖారీ – కితాబుల్ జిజ్‌యా; ముస్లిం – కితాబుల్ జిహాద్).

8. అంటే – ఆనాడు మనిషి వద్ద దైవశిక్ష నుండి తప్పించుకునే అధికారం ఉండదు. దైవాగ్రహం నుండి అతన్ని కాపాడేవాడు కూడా ఎవడూ ఉండడు.

9. **'రజ్‌వున్'** ( رَجْعٌ ) అంటే తిరిగి రావటం, మరలటం అని అసలు అర్థం. వర్షం కూడా మళ్లీ మళ్లీ వస్తూ ఉంటుంది. అందుకే వర్షాన్ని 'రజ్‌వున్'గా పేర్కొనటం జరిగింది. మరి కొంతమంది చెప్పేదేమంటే; మేఘాలు సముద్రం నుండే నీటిని గ్రహించి, దాన్ని భూభాగంపై కురిపిస్తాయి. అందుచేత వర్షాన్ని 'రజ్‌వున్'గా అభివర్ణించటం జరిగింది. వర్షం మాటిమాటికీ కురుస్తూ ఉండాలన్న అభిలాషతో అరబ్బులు వర్షాన్ని 'రజ్‌వున్'గా పిలిచారని మరికొందరు వ్యాఖ్యానించారు (ఫత్‌హుల్ ఖదీర్).

10. అంటే – నేల నుండి మొక్కలు మొలకెత్తేటప్పుడు నేల నెర్రకొడుతుంది. లేక భూమి చీలుతుంది. అలాగే భూమి చీలినపుడే దానిలోపల నుంచి నీటి ఊటలు చిమ్ముకు వస్తాయి. అలాగే ఒక రోజు రానున్నది. ఆ రోజు భూమి బ్రద్దలవుతుంది. అప్పుడు భూగర్భంలో ఉన్న మృతులంతా సజీవులై లేచివస్తారు. అందుకే భూమిని బీటలు వారేదిగా, నెర్రకొట్టేదిగా వ్యవహరించటం జరిగింది.

11. వెనుకటి రెండు ఆయతులలో ఆకాశాన్ని, భూమిని సాక్ష్యంగా పెట్టి ఈ ఆయతులో ఒక ముఖ్య విషయం చెప్పబడింది. అదేమంటే ఈ ఖుర్ఆన్ గ్రంథం విషయాన్ని ఎంతో నిర్దిష్టంగా, ఖచ్చితంగా విడమరచి చెబుతుంది. దీనిమూలంగా సత్యం నుండి అసత్యం, ధర్మం నుండి అధర్మం, మేలిమి నుండి కల్తీ వేరైపోతాయి.

**15** వీళ్లు (ఈ అవిశ్వాసులు) కొన్ని పన్నాగాలు పన్నుతున్నారు.[13]

إِنَّهُمْ يَكِيدُونَ كَيْدًا ﴿١٥﴾

**16** నేను కూడా ఒక పన్నాగం పన్ను తున్నాను.[14]

وَأَكِيدُ كَيْدًا ﴿١٦﴾

**17** కాబట్టి (ఓ ప్రవక్తా!) నువ్వు అవిశ్వాసులకు కాస్త విడుపు ఇవ్వు.[15] కొన్నాళ్ల పాటు వారిని వదలిపెట్టు.

فَمَهِّلِ الْكَافِرِينَ أَمْهِلْهُمْ رُوَيْدًا ﴿١٧﴾

---

12. అంటే ఇదేదో నవ్వులాట కోసం వచ్చిన వస్తువుకాదు. క్రీడా వస్తువు అంతకన్నా కాదు. కాలక్షేపం కోసం చెప్పబడే కబురు అసలే కాదు. ఇదొక మహదాశయంతో వచ్చిన స్పష్టమైన గ్రంథం.

13. అంటే – అంతిమ దైవప్రవక్త (సఅసం) తెచ్చిన సత్యధర్మాన్ని విఫలం చేయటానికి వాళ్లు కుట్రపన్నుతున్నారు. లేదా వారు దైవప్రవక్త (సఅసం)ను మోసగించేందుకు ఎత్తుగడ వేస్తున్నారు. మనసులో లేని విషయాన్ని నోటితో పలుకుతున్నారు.

14. వారి కుట్రలు, కుతంత్రాలు నాకు తెలియకుండా లేవు. నేను కూడా వారి కుతంత్రాలకు విరుగుడుగా నా వ్యూహాన్ని రచిస్తున్నాను. 'కైద్' ( كَيْدٌ ) అంటే రహస్యంగా పన్నే ఉపాయం, వ్యూహం, ఎత్తుగడ అని అర్థం. అది మంచి ఉద్దేశంతో జరిగితే మంచిదే. చెడు ఉద్దేశంతో జరిగినప్పుడు అది మాయోపాయం, కుట్ర, కుతంత్రం, పన్నాగం, వెన్నుపోటు అనిపించుకుంటుంది.

15. అంటే (ఓ ముహమ్మద్ –సఅసం!) వారిని శిక్షించమని తొందరపెట్టకు. పైగా వారికి తగినంత వ్యవధిని ఇవ్వు. ఈ గడువు లేక విడుపు కూడా దైవవిరోధుల పాలిట ఒక లాంటి వ్యూహరచనే. ఉదాహరణకు ఈ ఆయతులను గమనించండి. "మేము వారిని క్రమేణా – వారికి ఏమాత్రం తెలియకుండానే – వినాశం వైపుకు తీసుకు పోతున్నాము. నేను వారికి విడుపును ఇస్తున్నాను. నా వ్యూహం తిరుగులేనిది." (అల్ ఆరాఫ్ – 182, 183).